


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




సంపుటి - 2 సంచిక -35 శనివారం 5 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# సమగ్ర విధాన పత్రం రూపొందించాలి

**విద్యాకమిషన్ చైర్మన్‌కు సిఎం రేవంత్ ఆదేశం**

**జీవన నైపుణ్యాలు పెంపొందించే దిశగావిద్యావిధానం**

**భాష,విషయ పరిజ్ఞానం రెండూ ప్రధానమేననివ్యాఖ్య**

**ఉత్తమ విద్యావ్యవస్థ ఏర్పాటుకుఎంత వ్యయమైనా వెనుకాడబోమని వెల్లడి**

**క్షేత్రస్థాయికి అద్దంపట్టేలా విధానపత్రంఉండాలని సూచన**



**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడ బోదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకు రావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షిం చారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

**గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)::** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల **మిగతాది** **2లో...**



# వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

**• చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ**



**ఢిల్లీ ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):** వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. **మిగతాది** **2లో...**

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్, మజ్లిస్

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్**

**ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందన్న ఎంపీలు**

**ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పేర్కొన్న ఎంపీలు**



వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను సవాల్ చేస్తూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 ఆమోదం పొందిన విషయం విదితమే.ఈ బిల్లును కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ బిల్లు (సవరణ) లోని నిబంధనలు ముస్లిం సమాజం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పిటిషన్‌లో ఆరోపించారు.ఇదిలా ఉండగా, వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలోని పలు ప్రాంతాల్లో ముస్లింలు నిరసనలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనలు నిర్వహించారు.

**కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు**

# ప్రభుత్వం కసరత్తు

- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)::** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. **మిగతాది** **2లో...**



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో**

# కేసీఆర్ భేటీ

**- రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)::** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని **మిగతాది** **2లో...**

**కొనుగోలు కేంద్రాల వద్ద**

# చర్యలు చేపట్టాలి

**☛అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)::**

తెలుగు రాష్ట్రాలో నిన్న వర్షం బీభత్సం సృష్టించింది. ఇటు తెలంగాణ, అటు ఏపీలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వడండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగా యి. కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షా ల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను అందించాలని అగ్రికల్చర్ అధికారు లకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక.. పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు



**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో**మిగతాది** **2లో...**



# చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం 'లోగో'

అనుక్షణం ప్రజల పక్షం
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
RNI NO: TELTEL/2023/87607





# చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం 'లోగో'

● ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)**:వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం లోగోను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల వైస్–ఛాన్సలర్ల సమావేశం అనంతరం ముఖ్య మంత్రి ఈ లోగోను ఆవిష్కరించారు. ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొ.గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ప్రొ.గంగాధర్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర విధాన పత్రం రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ(లోక్‌సత్తా జేపీ) వివరించారు. విద్యా వ్యవస్థలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, డా.చారుకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివా రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

# శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)**:శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగీలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏంటి? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగు తున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

(మొదటి పేజీ తరువాయి)

తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు–బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్–యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలును లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ, మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. సమీక్షలో ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాసులు, జీఎస్ఐ అధికారులు రాజ్ కుమార్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**



శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకు ండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షి స్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హను మాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు– చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తు న్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# అమెరికా నుంచి 682 మంది వెనక్కి రాక

● పార్లమెంటుకు నివేదించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)**:డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ట్రంప్ ఇప్పటికే అనేక దేశాలకు చెందిన అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి ఇప్పటి వరకుమనదేశానికి చెందిన వారు 682 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన వారే కావడం గమనార్హం. వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ పైఎలాంటి ప్రభావం ఉండదని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఏజెంట్లు ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# జింకలపై కుక్కల దాడులు



**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)**: హెచ్‌సీయూ భూముల్లో చెట్లను తొలగించడంతో అందులోని వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుంది. వందలాది జింకలు, వేలాది నెమళ్లకు ఆవాసాలు లేకుండాపోయాయి. దీంతో జింకలు, నెమళ్లపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# కార్మికులకు యాజమాన్యం వేతనాలు, బెనిఫిట్స్ చెల్లించాలి

## -తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కామ్రేడ్ మోడం మల్లేష్



**నర్సంపేట ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):** కార్మికులకు యాజమాన్యం వేతనాలు, బెనిఫిట్స్ సకాలంలో చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కామ్రేడ్ మోడ%శీ% మల్లేష్ అన్నారు. శుక్రవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం హమాలి వర్కర్ యూనియన్ ఏఐఎఫ్ టి యు(న్యూ) తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కామ్రేడ్ మోడ%శీ% మల్లేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంద కమలాపురం రేయాన్స్ భిల్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు, తదితర బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు సంఘీభావంగా మిల్, హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్ టి యు (న్యూ) అనుబంధం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. 1979 లో స్థాపించబడిన బిల్ట్ రేయన్స్ పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించింది. కానీ బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసినది. దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయి ఈ రోజు చెట్టుకొకరు పుట్టకొకరుగా కార్మికులు చెల్లాచెదరైనారు. యాజమాన్యం పరిశ్రమను మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినారు. చివరకు లేబర్ కోర్టు ను కార్మికులు ఆశ్రయించగా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చినది. కానీ లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడినారు.

ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బిల్ట్ పరిశ్రమను తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారు. ఇదే అదనుగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేతులు దులుపుకుంది. కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారు. మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ను పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే రేయన్స్ బిల్ట్ పరిశ్రమ ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు. కార్మిక వర్గం కూడా తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులను కోరారు. 1972 గ్రాటివిటీ చెల్లింపు చట్టం ప్రకారం 2014 నాటికి నమోదయి ఉన్న కార్మికులందరికీ గ్రాటివిటీ చెల్లింపులు జరపాలన్నారు. బిల్ట్ మూత అక్రమం, చట్టవిరుద్ధం కనుక ఎన్సీఎల్టీ తీర్పు ప్రకారం బిల్ట్ కంపెనీ నుండి 70 కోట్ల రూపాయలకు పైగా కార్మికులకు చెల్లించాలన్నారు. కంపెనీ ఆస్తులు రఘునాథపల్లి దగ్గర ఉన్న భూమి తో సహా అన్నింటిని కార్మికుల జీతభత్యాలు పరిహారాలను చెల్లించటానికి గాను బహిరంగ అమ్మకాలకు పెట్టాలని తెలిపారు. హైకోర్టులో కార్మికులు వేసిన పిటిషన్ ఉపసంహరణ మోసపూరితమైనది. అక్రమమైనది కనుక చట్టవిరుద్ధమైనది. చెల్లదు గాక చెల్లదు కార్మిక శాఖ పిటిషన్ను రివైవ్ చేయాలన్నారు. కార్మికులతో సంబంధం లేకుండా చట్టవిరుద్ధంగా 12 మంది కార్మిక సంఘ జేఏసీ నాయకులు ఎవరెవరితోనో కుదుర్చుకున్న లావాదేవీలను బయటపెట్టాలని తెలిపారు. తనకు సంబంధం లేని తన పరిధిలో లేని (మహబూబాబాద్ ఏసిఎల్ పరిధిలోని) బిల్ట్ కార్మికుల డిమాండ్లపై అక్రమ, అనామత్తు ఒప్పందం కుదిర్చిన జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీతను ఉద్యోగం నుండి తొలగించి క్రిమినల్ చట్ట ప్రకారం విచారణ జరిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కార్మిక సంఘం జిల్లా పట్టణ నాయకులు మంద మల్లయ్య, మేరుగు జనార్ధన్, బొల్లిన రమేష్, ఎద్దు రాములు, బాబు, రమేష్ ,గౌరయ్య ఐలయ్య సదనందం, నరసింగం ,మధు, నగేష్, చంద్రయ్య అర్జున్, సారయ్య, మహేష్, రవి, వెంకన్న, రణధీర్, రఘుపతి, కృష్ణ, యాకయ్య, శ్రీకాంత్, మురళి, ప్రశాంత్ జబ్రి ,రాజు, యాదగిరి , జయకర్ తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ కమిషనర్ ను కలిసిన అనిల్ రావు

పర్వతగిరి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త): నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ప్రీత్ సింగ్ ఐపీస్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీకి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

# వైభవంగా ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు





పర్వతగిరి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త): మండలంలోని వడ్లకొండ గ్రామంలో గత మూడు రోజులుగా చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు శుక్రవారం వైభవంగా ముగిసాయి. చివరి రోజు ఆలయంలో సీతారామచంద్రస్వామి, లక్ష్మణుడు హనుమాన్, నవగ్రహాలను ప్రతిష్టించడంతోపాటు ఆలయం ఆవరణలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు

పర్వతగిరి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కుడికాల శ్రీధర్, గిరిజన మోర్చా గిరిజన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్కవత్ వినోద్, చీమల బిక్షపతి, రంగు కుమార్ స్వామి గౌడ్, బొట్ల మధు,, కూరపాటి వెంకన్న, సుధాకర్, ప్రభాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చరిత్రత్మాకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య , వర్ధన్నపేట స్పెషల్ ఆఫీసర్ద డి డబ్ల్యు ఓ రాజమణి , లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రము చేయని ఒక గొప్ప మహత్తర కార్యక్రమాన్ని పేదల కొరకు తెలంగాణ లొ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకారం. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేదలు మూడు పూటలా కడుపునిండా పట్టేడన్నం రేషన్ షాప్ ద్వారా అందుతుందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం కృషి చేసేదే కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి లొ అన్ని రంగాల్లో దుసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రం. పేద ప్రజల ఆత్మగౌరవం కొరకు ఏ కార్యక్రమమైన చేయడం కొరకు ప్రభుత్వం ఏ విషయంలోనూ వెనుకడబోదన్నారు. ఈ కార్యక్రమం లొ నల్లబెల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ , వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ , జిల్లా నాయకులు పోశాల వెంకన్న , ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్ , కుల్ల యాకాంతం. నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ , ఇందిరామ్మా ఇళ్ల కమిటి సభ్యులు బిర్రు యాకయ్య, బిర్రు చంద్రయ్య, పురుగుజ కవిత, సోమల కుమార్, నల్లబెల్లి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు జక్కి గోపాల్ ,గిరగోని యాదగిరి, సంపత్ రావు పోల్సాని దేవేందర్ చిన్నబోయిన వెంకన్న బిర్రు చందర్ గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం

## -రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు






**కాటారం /ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకంమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



**రాయపర్తి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుని బంధువులు, పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద రాజు (32) అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి కొమురమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 19 సెంటర్లల్లో ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. అయితే ఎంతో పకడ్బందీగా ఈ సారి ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్న ఇంటర్ బోర్డు మూల్యాంకనం విషయంలోనూ తగు చర్యలు తీసుకుంటుంది. మూల్యాంకనం విషయంలో ఇంటర్‌బోర్డు ముందస్తు పునఃపరిశీలన చేయనుంది. సాధారణంగా ఫలితాలు వచ్చిన తర్వాత మార్కులు రాలేదని, అధ్యాపకులు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో ర్యాండమ్‌గా పునఃపరిశీలిస్తున్నట్లు బోర్డు వర్గాలు తాజాగా తెలిపాయి. దీంతో విద్యార్థులకు మార్కుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ఉంటుందని చెబుతున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 10వ తేదీ నాటికి జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుండగా.. ఎప్పటికప్పుడు విద్యార్థుల జవాబు పత్రాలను అధికారులు పునఃపరిశీలిస్తున్నారు. ఇక ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ఫలితాలు కూడా అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# నూతన చలివేంద్రం ప్రారంభించిన ఆర్డిఓ ఉమారాణి

నర్సంపేట/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త): ప్రతిభ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్లో చలివేంద్రం నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలందరు అవసర నిమిత్తం నర్సంపేటకు వచ్చేవారికి అంబేద్కర్ సెంటర్లో చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించడం దాహార్తిని తీర్చడం అభినందనీయం అని అన్నారు. సకల జీవకోటికి నీరే ప్రాణాధారం కాబట్టి వీటిని పొదుపుగా వాడుకొని వృధా చేయకుండా భూగర్భ జలాలను రాబోయే తరాల వారికి కూడా మనం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతిభ సంస్థ అధ్యక్షులు జిల్లా వినియోగదారుల



సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన నీటిని మాత్రమే తాగడం వలన 85% వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు ఈ ఎండాకాలం లో ఎండ తీవ్రత నుండి మన శరీరాలను కాపాడుకోవాలని సూర్యుడి నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు పడే అవకాశాలు ఎండాకాలంలో ఎక్కువగా ఉంటాయని ఎవరికైనా ఎండ దెబ్బ తాకి డీహైడ్రేషన్ కు లోనైతే వెంటనే ఒక గ్లాసు నీటిలో ఒక చిటికెడు ఉప్పు ఒక చెంచా చక్కర ద్రావణాన్ని కలిపి తాగితే ఉపశమనం కలుగుతుందన్నారు కలుషిత నీరుగా అనుమానం వస్తే ఏ నీటినైనా కాచి చల్లార్చి వడపోసుకొని తాగితే ఇలాంటి అనారోగ్యాలు దరిచేరవని , చెప్పారు. ప్రకృతిని మానవులంతా కాపాడుకుంటేనే అతివృష్టి గాని అనావృష్టి గాని భూకంపాలు గాని వరదలుగాని జరగకుండా ఉంటాయని అన్నారు ప్రజలందరూ వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా చెక్ డ్యాములు ద్వారా కాపాడుకొని నిలువ ఉంచుకొని భూగర్భ జలాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మార్వో రాజేష్ వజినపెల్లి లక్ష్మయ్య ,వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నా గిల్లి సారంగం ,మొగిలి చర్ల రాము ,వెంకటాచారి ,కృష్ణ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### - ఎంఈఓ కొర్ర సారయ్య

**నర్సంపేట/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ కొర్ర సారయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్, ఈకో క్లబ్ ను ఎంఈఓ సారయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పరిసరాలు, కలుషితం కాకుండా ఉండేందుకు కిచెన్ గార్డెన్లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసుకోవడంతో తాజాగా ఉండే కూరగాయలతో విద్యార్థులు పౌష్టికాహారం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దూ పటి సరిత, ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. సర్దార్, ఉపాధ్యాయులు కొంగర కవిత బి.రమా దేవి సిఆర్పి దూపటి చంద్రమౌళి, మధ్యాహ్న భోజనం కార్మికురాలు భవాని, రమలు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చెయ్యాలి

### -రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**భూపాలపల్లి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చెయ్యాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం





పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్ధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా
277 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని ఇప్పటి వరకు 2276 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సుమారు 88 శాతం చౌక దుకాణాలకు తరలించామని తెలిపారు. మిగిలిన 277 మెట్రిక్ టన్నులు సుమారు 12 శాతం బియ్యాన్ని శనివారం వరకు రవాణా చేస్తామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి అన్ని మండలాలలో సన్న బియ్యం పంపిణీ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. గురువారం మంథని డివిజన్ పరిధిలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాటారంలో ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం
జిల్లాలోని అన్ని మండలాల్లో, భూపాలపల్లి మున్సిపాల్టీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, తహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కళాక్షేత్రాలు కోట గుళ్ళు

### - రెడ్డి గుడి,ఆలయాల్లో రామాలయ కమిటీ ప్రత్యేక పూజ లు





**గణపురం/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శు క్రవారం రామాలయంలో, అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రాలైన కోట గుళ్ళు గణపేశ్వరాలయం అదేవిధంగా రెడ్డి గుడి, నాగలింగేశ్వర ఆలయం అదేవిధంగా గ్రామ దేవతలను పోచమ్మ తల్లి భూలక్ష్మి అమ్మవార్లకి ,రామాలయ కమిటీ సభ్యులు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆహ్వానం పత్రికను ఆలయాల్లో అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ రామాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా అంకురార్పణతో కళ్యాణ క్రతువు మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమాలు అంతా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి దెయ్యాల భద్రయ్య మూటపోతుల రాజన్న గౌడ్ మాదాస్ అర్జున్ బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి పాండవుల భద్రయ్య రావుల సురేష్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీపీ తులసిదాస్ నాయక్





**దామరచర్ల/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమని మాజీ ఎంపిపి తులసిదాస్ నాయక్,మండలయూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంశీనాయక్ రాళ్ళవాగుతండ గ్రామపంచాయతీలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు దామరచర్ల మండలం రాళ్ళవాగుతండ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మని ప్రారంభించడం జరిగిందన్నారు. సన్న బియ్యం పేదలకు గొప్ప వరం లాంటిదని ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ,500 రూపాయల గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి గొప్ప పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు బి ఎల్బ్ర ఆర్ద బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చెయ్యాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్




కార్యాలయాలను సంప్రదించాలని ఆయన తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదేని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జాతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియ చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పథక సమాచారం ఇవ్వాలని, అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల, మున్సిపల్ స్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట



రాయపర్తి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని,ఊకల్,జగన్నాథ పల్లి గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందనీ అన్నారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు నాంగునూరి అశోక్,కుంట రమేష్,ఆకుల సురేందర్రావు, ఎండి నయీమ్, కాంచనపల్లి వనజరాణి, పాల్వంచ కోటేశ్వరరావు,రఫిక్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బ్యాంకుకు తాళం వేసి బంగారం బాధితుల ఆందోళన

రాయపర్తి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో గత సంవత్సరం నవంబర్ 19వ తేదీన బ్యాంకు చోరీ జరిగింది సుమారు 650 మంది బాధితులు బ్యాంకులో బంగారాన్ని తాకట్టు పెట్టారు. చోరీ జరిగి ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఖాతాదారులకు సంబంధించిన బంగారాన్ని తిరిగి ఇవ్వలేదని రేపు మాపు అంటూ బ్యాంక్ చుట్టూ అధికారులు




తిప్పించుకుంటున్నారని బ్యాంకు ముందు శుక్రవారం బాధితులు ఆందోళన చేశారు. ఇప్పటివరకు చాలా వాయిదాలు పెట్టారని ఇంకా బ్యాంకు వారిని నమ్మే పరిస్థితి లేదని బ్యాంక్ అధికారులందరిని బయటకు పంపేసి బ్యాంకుకు బాధితులు తాళం వేసి ఆందోళనకు దిగారు. మాకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని బాధితులు బ్యాంకు ముందు ధర్నా చేపట్టారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

### కలెక్టర్ నీ కలసిన సత్తుపల్లి ఎంఎల్ఏ..



**సత్తుపల్లి/ఏప్రిల్4(జర్నలిస్టు వార్త):**సత్తుపల్లి నియోజకవర్గం లో వేసవికాలం నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అన్నారు. శుక్రవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజబుల్ ఖాన్ ని కలుసుకొని ఎండాకాలం దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గం లో నీటి సమస్య వున్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన బోర్లు, రిపేర్ లు వున్న మోటర్లు గుర్తించి నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో సత్తుపల్లి, కల్లూరు లో షాదీఖానా నిర్మాణ పనులు, ఖబరిస్తాన్ చుట్టూ గోడ నిర్మాణాలు, పలు మసీద్ లో సమస్యలు గురించి, సత్తుపల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి, సమస్యలు గురించి ఖమ్మం కలెక్టర్ తో చర్చించారు.

## ప్రతి రేషన్ షాపు ముందు ప్రధానమంత్రి ఫోటో పెట్టాలి

### -అధ్యక్షులు బొర్రా నరసింహారావు



**సత్తుపల్లి/ఏప్రిల్ 4(జర్నలిస్టు వార్త):** భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యర్యంలో పెనుబల్లి తహసీల్దార్ శుక్రవారం కార్యాలయంలో వినతి పత్రంఅందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతీ రేషన్ షాపుల్లో ప్రతీ పౌరుడికి ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం గరీబ్‌కళ్యాణ్ యోజన పథకం ద్వారా పెనుబల్లి మండలంలోని ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని, ప్రతి నెల ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం వివరాలను బిల్లుల ద్వారా ప్రతి లభ్యదారునికి తెలియజేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి పడిగల మధుసూదన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్, నాగ ముత్యం తదితరులు పాల్గొన్నారు.





## నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







సత్తుపల్లి/ఏప్రిల్4(జర్నలిస్టు వార్త): నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఛాంప్స్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణ తెలంగాణ స్కూల్స్ హెచ్ ఆర్ శ్రీ సతీష్ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వై. రామ్మూర్తి, ఖమ్మం జోన్ ఏజీఎం రాంకీ, ఆర్ఐ క్రాంతి, హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఛాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ, ఏవో జగదీష్, అకాడమిక్ డీన్ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి కుండపోత వర్షం రైతన్నల ఉరుకులు పరుగులు





**సత్తుపల్లి/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి లో గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాలలో తెల్లవార్లు ఆగకుండా కురిసిన వర్షం వల్ల వేసవి తాపం నుండి కొంత ఉపశమనం కలుగుతుంది అని కొంతమంది ఆనందం వ్యక్తం చేశారు. రైతులు మాత్రం ఆందోళనకి కి గురవుతున్నారు. వరి, మొక్కజొన్న కల్లాలు కొనుగోలు కేంద్రాలకు తరలించగా వర్షంలో తడవకుండా కాపాడుకోవడం కోసం అర్ధరాత్రి అయిన పరుగులు పెట్టారు. టార్పలిన్ కవర్లు పట్టుకొని మరికొంతమంది రైతులు తమ ఆరుగాలం కష్టపడ్డ పంటను కాపాడు కోవడం కోసం పరుగులు తీశారు. మరి కొన్ని ప్రాంతాలలో విపరీతంగా విచిన గాలికి వరి పొలాలు నేలకు వాలాయి.వాతావరణ శాఖ ముందుగానే చెప్పినప్పటికీ అర్ధరాత్రి కుండ పోతా వర్షంతో పంట కాస్త తడవడం తో రైతులు ఆందోళన చెందారు.

## పేరువంచ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):** మండలంలో పేరువంచ గ్రామ పంచాయతీ లో చౌక దుకాణం లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమని శుక్రవారం రేషన్ డీలర్ రాయల నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులుప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కిసర.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషంగా ఉంది అన్నారు.కిసర రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రమే కాదు.
ప్రజలు కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నది అని తెలిపారు
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు చూస్తూనే వున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వ లో అర్హులైన ప్రతి ఒక్కరి గుమ్మానికి పథకాలు చేరతాయి అని అన్నారు.కోర్లంగూడెం సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాల్ రావు మాట్లాడుతూసన్న బియ్యం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సందర్బంగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషమన్నారు.ప్రజలు గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలుస్తాయి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో పేరువంచ కాంగ్రెస్ నాయకులు కిసర శ్రీనివాసరెడ్డి, గాదె కిరణ్.రేషన్ వినియోగాదారులు సన్నిధి బ్రాహ్మచారి,మండవ కృష్ణవేణి,రాయల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి విద్యార్థులకు ఉగాది బాల పురస్కారం








**సత్తుపల్లి/ఏప్రిల్4(జర్నలిస్టు వార్త):** బాల్యం నుంచే నిరంతర శాస్త్రీయ నృత్య సాధన చేస్తూ ప్రధాన వేదికలపై పలువురి ప్రశంసలు పొందిన విశ్వశాంతి విద్యార్థులకు హైదరాబాద్ త్యాగరాయ గాన సభ ఇటీవల ఉగాది బాల పరిష్కారంతో సత్కరించారు.వారిలో విశ్వశాంతి విద్యాలయానికి అద్వైక( 4వ తరగతి), దర్శిని( 6వ తరగతి) ఉన్నారు.శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సందర్భంగా ఈ ఇరువురు విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ చిన్నారులు హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం, కాకినాడ, విజయవాడ, ఏలూరుతదితర కళావేదికలపై కూచిపూడి నృత్య పోటీలలో ప్రతిభ కనపరచారు. వీరి ప్రతిభకు మెచ్చి హైదరాబాద్ మహతి ఆర్ట్స్ థియేటర్స్ వారు ఉగాది సందర్భంగా ఈ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఈ విద్యార్థులతో పాటు వారికి నాట్యాభ్యాసం శిక్షణ ఇచ్చినఅనూష్ బహుదూర్ కు శుక్రవారం అభినందనలు తెలిపారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

## తరగతిగది ప్లే మెటీరియల్ ప్రారంభం




**వర్ధన్నపేట/ఏప్రిల్4(జర్నలిస్ట్ వార్త):**

వర్ధన్నపేట మండలంలోని పీఎం శ్రీ, ఎంపీపీఎస్ ఇల్లంద పాఠశాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎంఈఓ శ్రీధర్, సర్కిల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీ ప్రైమరీ తరగతి గది ఓపెనింగ్ అవుట్ డోర్, ప్లే మెటీరియల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇల్లంద పాఠశాల నవంబర్ వన్ పాఠశాలగా ఎంపిక కావడం, కంప్యూటర్ ఆధారిత విద్య అమలులో ఉందన్నారు.కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణం చేపట్టనున్నమని పేర్కొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ మాట్లాడుతూ విద్యార్థుల నమోదు శాతం పెంచడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. విద్యార్థినీ, విద్యార్థుల వినూత్నంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. అవి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయన్నారు. ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పిఎంశ్రీ క్రింద ఎంపికైన 2 ప్రాథమిక పాఠశాలలో ఇల్లంత ప్రాథమిక పాఠశాల ఒకటిగా ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల విద్యా ప్రగతి బాగుందన్నారు. ఎక్స్ పోజర్ విజిట్, ఫీల్డ్ ట్రిప్, ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్, ఎక్స్ పోర్ట్ టాక్స్ వంటి వినూత్న కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములైనారని పేర్కొన్నారు. సుమారు 300 మంది అతిథులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై వేడుకలను విజయవంతం చేశారని చెప్పారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లంద గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి రమేష్ రెడ్డి సరస్వతి విగ్రహాన్ని పాఠశాలకు బహుకరిస్తామని చెప్పడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంకర్ గా వ్యవహరించిన సిహెచ్ సుదర్శన్, ఉపాధ్యాయులు తిరుమల, నరసింహా రాములు, శ్రీధర్, కవిత, వేణు, మనూష, అనూష, ఎలీషా గ్రామ మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, అమ్మ దర్శ పాఠశాల చైర్మన్లు, గ్రామపంచాయతీ సెక్రెటరీ రామారావు తదితరులు పాల్గొన్నారు.


















# రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం

### 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
### స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి **ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం ప్రారంభం అయింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం ఉదయం సచివాలయంలో ప్రారంభించారు. తొలి విడతలో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలిన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ చివరి లోగా దశలవారీగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిపాలనా విధి విధానాలు అందరికి అందుబాటు-లో ఉండాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారు. పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యాపారస్థులు, బిల్డర్లు అందరూ స్టేక్ హోల్డర్లుగా ఉండే రెవెన్యు శాఖలో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు- జరిగింది. ఇక నుంచి రోజుల తరబడి వేచి చూసే అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేస్కోవచ్చు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా అందరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటు-లో ఉంటు-ంది. మంచి ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 26 జిల్లా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉంటుంది. 290 కి పైగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటు-లో ఉంటుంది. రెవెన్యూ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. భూ వివాదాలు లేకుండా సంస్కరణలు తీసుకువస్తున్నాం. పారదర్శకంగా ఉండడం కోసమే మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. అభివృద్ధి కోసం నాలా చట్టాన్ని కూడా తీసేసి కొత్త విధానం తెస్తున్నాం. భూ పరిపాలన, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్లో మంచి సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 'రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నాము. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి తగ్గేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా స్లాట్ విధానం అమలులోకి తేస్తున్నాము' అని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు.

# దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

### వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవన్ కళ్యాణ్



అమరావతి, **ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**
తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ. 12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హెూం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.

# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

### ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం
### ట్రంప్ విధానాలతో హెచ్-1 వీసాదారుల్లో భయం
### దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ



వాషింగ్టన్ **ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థ్యం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తు న్నామని చెప్పారు.

# హైకోర్టులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురు



అమరావతి, **ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**
ఏపీ హైకోర్టులో మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురైంది. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా తమ ముందు హాజరుకావాలని కసిరెడ్డికి సీఐడీ నోటీసులు (సీఆర్పీసీ సెక్షన్ 160) ఇచ్చింది. అయితే సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోరుతూ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన నోటీసులపై జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని సీఐడీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిన్న గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అయితే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించగా.. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. ఈ కేసులో మిథున్‌రెడ్డిని నిందితుడిగా చేర్చలేదని, రికార్డులను పరిశీలిస్తే ఈ దశలో ఆయనపై ఎలాంటి నేరారోపణలూ లేవని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సీఐడీ తరపు న్యాయవాది తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున అరెస్ట్ చేస్తారనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో ఈ బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పు ఏప్రిల్ 3కు వాయిదా వేయగా.. నిన్న మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

# ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం



అమరావతి, **ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త)::**ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు ఉంటే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండో బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హెూం మంత్రి అనితల పేషీలు ఉన్నాయి. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తు జరిగిందా లేదా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

**ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పంపకం కొనసాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, ఈరోజు మరో 38 కమిటీలకు ప్రభుత్వం నియామకాలు చేసింది. ఇందులో 31 టీడీపీకి, 6 జనసేనకు, ఒకటి బీజేపీకి దక్కింది. త్వరలోనే మిగతా కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.

# తమిళనాడు నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి



**ఏప్రిల్ 4 ( జర్నలిస్ట్ వార్త):**వైద్యవిద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నుంచి తమిళనాడు ను మినహాయించాలని గత కొన్నేళ్లుగా తమిళనాడు రాష్ట్రం డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం, డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. " ఈ అంశంపై తమిళనాడు సర్కారు అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ.. నీట్ నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోంది. ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమే. అయితే వారు (కేంద్రం) మన అభ్యర్థనను తిరస్కరించొచ్చు కానీ .. మన పోరాటాన్ని ఆపలేరు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తాం.
న్యాయ నిపుణులను సంప్రదిస్తాం" అని స్టాలిన్ అసెంబ్లీలో తెలిపారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్ పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధి నుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం 12 వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ బిల్లును ఇప్పటికే 2021.2022లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. అనంతరం గవర్నర్‌కు పంపగా, పలుమార్లు తిరస్కరణకు గురైంది. దీంతో బిల్లులో కొన్నిమార్పులు చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు.

# విజయాన్ని లాగేశారు



## సత్తా చాటిన లఖ్‌నవూ బౌలర్లు
## ముంబై పరాజయం
## మార్ష్ మెరుపు ఇన్నింగ్స్
## సూర్య పోరాటం వృధా

లఖ్‌నవూ: సొంత గడ్డపై లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సత్తా చాటుకుంది. బ్యాటింగ్‌లో ఓపెనర్ మిచెల్ మార్ష్ (31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 60) మెరుపు ఆటతీరు కనబర్చగా.. అటు గెలుపు ఖాయమే అనుకున్న వేళ ముంబై ఇండియన్స్‌ను ఆఖర్లో లఖ్‌నవూ బౌలర్లు దెబ్బతీశారు. దీంతో శుక్రవారం ఉత్కంఠ సాగిన ఈ మ్యాచ్‌లో పంత్ సేన 12 పరుగుల తేడాతో నెగ్గింది. అలాగే ఐపీఎల్‌లో ముంబైతో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో లఖ్‌నవూకిది ఆరో విజయం కావడం విశేషం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లకు 203 పరుగులు చేసింది. మార్‌క్రమ్ (38 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 53) అర్ధసెంచరీ సాధించగా, ఆయుష్ బదోని (19 బంతుల్లో 4 ఫోర్లతో 30), మిల్లర్ (14 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 27) సహకరించారు. హార్దిక్‌కు ఐదు వికెట్లు లభించాయి. ఛేదనలో ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 191 పరుగులు చేసి ఓడింది. సూర్యకుమార్ (43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్‌తో 67), నమన్ ధిర్ (24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 46) పోరాడారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా దిగ్వేష్ రాఠి నిలిచాడు.

### నమన్-సూర్య పోరాడినా..


భారీ ఛేదనలో ముంబై తొలి మూడు ఓవర్లలోనే ఓపెనర్లు జాక్స్ (5), రికెల్టన్ (10) వికెట్లను కోల్పోయింది. అప్పటికి స్కోరు 17 పరుగులే. ఈ దశలో వన్‌డౌన్ బ్యాటర్ నమన్ ధిర్- సూర్యకుమార్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా నమన్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఎల్ఎస్‌జీ బౌలర్లపై ఎదురుదాడి ఆరంభించాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా బౌండరీలు బాదేస్తూ స్కోరును చకచకా పెంచాడు. నాలుగో ఓవర్‌లో 6,6,4,4తో 21 రన్స్ రాబట్టాడు. అతడి ధాటికి పవర్‌ప్లేలో స్కోరు 64/2తో ఛేదన దిశగా సాగింది. అటు సూర్య సహకారం అందించడంతో దాదాపు 11 రన్‌రేట్‌తో ఇన్నింగ్స్ సాగింది. అయితే స్పిన్నర్ దిగ్వేష్ తొమ్మిదో ఓవర్‌లో మూడు పరుగులే ఇచ్చి నమన్‌ను బౌల్డ్ చేయగా మూడో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం సూర్య బాధ్యతను తీసుకుని అడపాదడపా బౌండరీలు సాధించాడు. మరో ఎండ్‌లో లఖ్‌నవూ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో తిలక్ వర్మ (25) భారీ షాట్లు ఆడలేకపోయాడు. అటు రన్‌రేట్ కూడా పెరగసాగింది. ఈ స్థితిలో 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సూర్యను పేసర్ అవేశ్ అవుట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 66 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. అటు ముంబై అవకాశాలు కూడా సన్నగిల్లాయి. 12 బంతుల్లో 29 రన్స్ కావాల్సిన స్థితిలో 19వ ఓవర్‌లో శార్దూల్ ఏడు పరుగులే ఇచ్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అలాగే ఐదో బంతికి తిలక్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడంతో శాంట్నర్ (2 నాటౌట్) క్రీజులోకి వచ్చాడు. ఇక సమీకరణం చివరి ఆరు బంతుల్లో 22 పరుగులకు మారింది. అవేశ్ తొలి బంతిని హార్దిక్ (28 నాటౌట్) సిక్సర్‌గా మలిచినా 9 పరుగులే రావడంతో ముంబై చేసేదేమీ లేకపోయింది.





### మార్ష్ తుఫాన్ ఇన్నింగ్స్:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూకు ఓపెనర్ మార్ష్ రూపంలో మెరుపు ఆరంభం లభించింది. బాదడమే లక్ష్యంగా సాగిన అతడి ఎదురుదాడికి పవర్‌ప్లేలోనే 69 పరుగులు సమకూరాయి. ఇందులో మార్ష్ ఒక్కడివే 60 పరుగులు కావడం విశేషం. మరో ఓపెనర్ మార్‌క్రమ్ ఈ దశలో ఆరు బంతులే ఆడాడు. వాస్తవానికి మార్ష్ తొలి ఓవర్‌లోనే అవుట్ కావాలి. అతడి బ్యాట్ ఎడ్జ్ తీసుకున్న బంతిని కీపర్ రికెల్టన్ అందుకున్నా ఎవరూ అప్పీల్ చేయలేదు. అశ్వని కుమార్ వేసిన ఆరో ఓవర్‌లో మార్ష్ 6,4,4,4తో 23 పరుగులు రాబట్టాడు. 27 బంతుల్లోనే ఈ సీజన్‌లో మూడో హాఫ్ సెంచరీని కూడా పూర్తి చేశాడు. అయితే తర్వాతి ఓవర్‌లోనే స్పిన్నర్ విఘ్నేష్ అతడిని పెవిలియన్‌కు చేర్చడంతో తొలి వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అలాగే హార్దిక్ వరుస ఓవర్లలో ప్రమాదకర పూరన్ (12), కెప్టెన్ పంత్ (2)ను అవుట్ చేయడంతో ముంబైలో జోష్ కనిపించింది. కానీ ఈ దశలో మార్‌క్రమ్ బ్యాట్ ఝుళిపించగా, అతడికి బదోని సహకారం అందించాడు. హార్దిక్, విఘ్నేష్ ఓవర్లలో మార్‌క్రమ్ భారీ సిక్సర్లతో అలరించాడు. అటు బదోని 14వ ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో 15 రన్స్ సమకూర్చాడు. నాలుగో వికెట్‌కు 51 పరుగులు జత చేరాక బదోనిని అశ్వని అవుట్ చేశాడు. ఇక 34 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసిన మార్‌క్రమ్‌ను హార్దిక్ దెబ్బతీశాడు. అబ్దుల్ సమద్ (4) విఫలం కాగా..చివరి ఓవర్‌లో మిల్లర్ (14 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్‌తో 27) 6,4 బాది స్కోరును 200 దాటించాడు. అయితే మిల్లర్‌తో పాటు ఆకాశ్‌దీప్(0)ను అవుట్ చేసి హార్దిక్ 5 వికెట్లను పూర్తి చేశాడు.



2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్- లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు శుక్రవారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు లఖ్‌నవూ ఎకాన స్టేడియం వేదిక కానుంది. మ్యాచ్ కోసం ఇరు జట్ల ప్లేయర్లు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో లఖ్‌నవూ జట్టు బౌలింగ్ కోచ్ జహీర్ ఖాన్‌తో ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో రోహిత్ సీరియస్‌గానే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది.

## చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను
### ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ

'చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను. ఇప్పుడు నేను ఏమీ చేయాల్సిన అవసరం లేదు' అని రోహిత్ జహీర్‌తో అన్నాడు. అయితే ఈ మాటలు ముంబయి మేనేజ్‌మెంట్‌ను ఉద్దేశించే అన్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. కెప్టెన్‌గా ఉన్నప్పుడు జట్టుకు చేయాల్సిందంతా చేసేశాడు. ఇప్పుడు తాను ఏం చేయాల్సిన అవసరం లేదని జహీర్‌తో చెప్పాడని అభిప్రాయపడుతున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు లేవు కాబట్టి బ్యాటింగ్ మాత్రమే తన పని అంటున్నాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే 2024 సీజన్‌కుగానూ రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను ముంబయి మేనేజ్‌మెంట్ కెప్టెన్‌గా నియమించింది. అప్పట్లో దీనిపై రోహిత్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో రోహిత్ ముంబయి జట్టును వీడతాడని ప్రచారం జరిగింది. కానీ, 2025 ఐపీఎల్‌కు రోహిత్‌ను ముంబయి 16.30 కోట్లకు రిటైన్ చేసుకుంది.

## ఐపీఎల్ నుంచి వైదొలిగిన కగిసో రబాడా



గుజరాత్ టైటాన్స్ జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్ టైటాన్స్ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్ కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్‌లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్‌ల్లో 22.29 యావరేజ్‌తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో రెండింట్లో గెలిచింది. మొదటిస్థానంలో పంజాబ్, రెండో ప్లేస్‌లో దిల్లీ, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్సీబీ, గుజరాత్, కేకేఆర్, ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ, చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్ ఉన్నాయి. కాగా, గుజరాత్ టైటాన్స్ తన తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనుంది.




## మే 24న నీరజ్ చోప్రా టోర్నీ

న్యూఢిల్లీ: స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వచ్చే నెలలో స్వదేశీ అభిమానులను అలరించనున్నాడు. మే 24న హరియాణాలోని పంచకులలో అతడి పేరిటే జరిగే నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ త్రో ఈవెంట్‌లో పోటీపడనున్నాడు. అటు ప్రపంచ అథ్లెటిక్స్ సంఘం కూడా ఈ ఎన్‌సీ క్లాసిక్‌ను గోల్డ్ కేటగిరీగా పేర్కొంది. దీంతో నీరజ్ ఈవెంట్‌ను సెప్టెంబరులో జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్‌నకు అర్హత టోర్నీగా భావిస్తున్నారు. ఈ టోర్నీలో నీరజ్‌తో పాటు ఇతర ప్రపంచ జావెలిన్ త్రోయర్లు కూడా పాల్గొననున్నట్టు తెలుస్తోంది.

## ఫైనల్‌కు హితేష్
### ప్రపంచ బాక్సింగ్ కప్

జాతీయ చాంపియన్ హితేష్ బ్రెజిల్‌లో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్‌లో టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచాడు. 70 కిలోల విభాగం బౌట్‌లో హితేష్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో హితేష్ 5-0తో ఫ్రాన్స్ బాక్సర్ మకాన్ ట్రవోర్‌ను చిత్తు చేశాడు. ఫైనల్ బౌట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన ఒదెల్ కమరతో హితేష్ తలపడనున్నాడు. మిగతా బాక్సర్లలో జదుమని సింగ్ (50 కిలోలు), విశాల్ (90 కిలోలు), సచిన్ (60 కిలోలు) సెమీఫైనల్స్‌లో తమ ఓటమి పాలయ్యారు.



# బాలీవుడ్ సీనియర్ నటుడు మనోజ్ కుమార్ కన్నుమూత



బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్‌కుమార్ కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణానికి గల కారణం తెలియరాలేదు. మనోజ్ కుమార్ పలు విజయవంతమైన సినిమాల్లో నటించారు. 'పూరబ్ ఔర్ పాచిమ్', 'క్రాంతి', 'రోటీ, కపడా ఔర్ మకాన్' వంటి సినిమాలు ఆయనకు విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి.దేశభక్తి చిత్రాల్లో ఎక్కువగా నటించడంతో ఆయనను 'భారత్ కుమార్' అని పిలుచుకునేవారు. ఒక జాతీయ చలనచిత్ర అవార్డు, ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, స్క్రీన్ రైటర్‌గా, పాటల రచయితగా, ఎడిటర్‌గా భిన్న పార్శ్వాలు కలిగిన వ్యక్తిగా మనోజ్ కుమార్ పేరు సంపాదించుకున్నారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. అలాగే, 2015లో 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డును అందుకున్నారు.



# బాలీవుడ్‌కు త్వరలోనే పూర్వ వైభవం

కొన్నేళ్లుగా బాలీవుడ్ తన ప్రాభవాన్ని కోల్పోతూ వస్తోంది. చెప్పుకోదగ్గ గొప్ప సినిమాలను బాలీవుడ్ అందించలేకపోతోంది. బాలీవుడ్ స్టార్లు కూడా పెద్ద హిట్లను సాధించలేక పోతున్నారు. ఇదే సమయంలో దక్షిణాది సినిమాలు ఉత్తరాదిని ఊపేస్తున్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్ పై సొంత ఇండస్ట్రీలోని ప్రముఖులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బాలీవుడ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ ఇప్పుడు ఇబ్బందులను ఎదుర్కొంటోందని... త్వరలోనే పూర్వ వైభవాన్ని సాధిస్తుందని చెప్పారు. దక్షిణాది సినిమాలకు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. తెలుగు సినీ పరిశ్రమ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఎంతో మంది శ్రమ, కృషి ఉందని చెప్పారు. ఉత్తరాది ప్రేక్షకులు ఇప్పుడు మన సినిమాలను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారని... ఒకానొక సమయంలో మన సినిమాలకు ఉత్తరాదిన సరైన గుర్తింపు ఉండేది కాదని అన్నారు. బాలీవుడ్ లో ఇప్పుడు ఒక లోటు ఏర్పడిందని... ఆ లోటును కొత్త దర్శకులు తీరుస్తారని చెప్పారు. కాకపోతే ఆ దర్శకులు ముంబైకి సంబంధం లేకుండా బయటివారే అయి ఉంటారని అనిపిస్తోందని అన్నారు.

# సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ




స్టార్ హీరో ఆర్. మాధవన్ ప్రధాన పాత్రలో ఫేమస్ సైంటిస్ట్, ఇంజనీర్ గోపాలస్వామి దొరైస్వామి నాయుడు బయోపిక్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కూతురు శివానీ రాజశేఖర్ ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

జూన్ నుంచి శివానీ రాజశేఖర్ జీడీ నాయుడు మూవీ షూటింగ్ లో పాల్గొననున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మాధవన్ తో కలిసి శివానీ స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. శివానీ గత సినిమాలను చూసిన దర్శకనిర్మాతలు ఈ పాత్రకు శివానీ అయితేనే న్యాయం చేస్తుందని భావించి ఆమెను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జీడీ నాయుడు బయోపిక్ లో శివానీ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఆమె కెరీర్లోనే ఈ సినిమా ఓ మైల్ స్టోన్ గా నిలుస్తుందని చెప్తున్నారు.ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, కల్కి సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన శివానీ తర్వాత 2 స్టేట్స్ మూవీతో హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శివానీ ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో మంచి ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాకు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించనున్నారు.

ఇక గోపాలస్వామి దొరస్వామి నాయుడు కోయంబత్తూర్ లోని రైతు కుటుంబంలో పుట్టారు. ఆయన పెద్దగా చదువుకోకపోయినా ప్రయోగాలపై ఉన్న ఇంట్రెస్ట్ తో పలు రంగాల్లో తన సత్తా చాటి ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేశారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటర్ ను కనిపెట్టింది ఈయనే. హోటల్ సర్వర్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన ఎలక్ట్రిక్ ఫీల్డ్ లో విప్లవాన్ని సృష్టించారు. సొంతంగా ప్రయోగాలు చేస్తూ ఎన్నో ఆవిష్కరణలు చేసిన ఆయన్ను మిరాకిల్ మ్యాన్, ఎడిసన్ ఆఫ్ ఇండియా, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూర్ అని పిలుచుకుంటూ ఉంటారు.ఇప్పుడు ఆయన బయోపిక్ ను తెరకెక్కిస్తుండగా అందులో మాధవన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ఆల్రెడీ గతంలో రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ సినిమా ద్వారా నంబి నారాయణన్ జీవితాన్ని తెరకెక్కించి అందులో నటించి ఆ సినిమాకు నేషనల్ అవార్డు అందుకున్న మాధవన్, ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో నటిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రియమణి, యోగిబాబు, జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# బుచ్చిబాబుకు ప్రత్యేక బహుమతులు పంపిన రామ్ చరణ్





టాలీవుడ్ స్టార్ రామ్ చరణ్ 40వ ఏట అడుగుపెట్టారు. ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ ప్రత్యేక బహుమతులను పంపించారు. గిఫ్టులను పంపిస్తూ... ఒక లేఖను కూడా జోడించారు. 'బుచ్చి... హనుమాన్ చాలీసా నాకు జీవితంలో అత్యంత గొప్ప శక్తిని ఇచ్చింది. కఠిన సమయాల్లో సైతం హనుమాన్ పై నాకున్న నమ్మకం నన్ను నిలబెట్టింది. నేను 40వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆ శక్తిలో కొంత నీతో షేర్ చేసుకోవాలనుకుంటున్నా. నా జీవితంలో నీకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. నీవు ఎప్పుడూ బాగుండాలి. దేవుడి దీవెనలు నీకు ఉండాలి. ఇది కేవలం గిఫ్ట్ మాత్రమే కాదు. నీ మీద మాకున్న ప్రేమను చాటుతుంది' అని లేఖలో చరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు చరణ్, ఉపాసన ఇద్దరూ గిఫ్ట్ పంపారు. చరణ్ దంపతులు పంపిన గిఫ్ట్ పై బుచ్చిబాబు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఇరాన్, కెనడా, హాంకాంగ్ లో వీరమల్లు!




పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న హరిహర వీరమల్లు రిలీజ్ తేదీ ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 9న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా స్పీడందు కున్నట్లు కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ పై కొంత షూటింగ్ మినహా టాకీ అంతా పూర్తయింది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ కూడా పెద్దగా గ్యాప్ తీసుకోకుండానే మొదలు పెట్టారు. పీరియాడిక్ సోషియా ఫాంటసీ చిత్రం కావడంతో సీజీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు మూడు దేశాల్లో జరుగుతున్నట్లు తెలిసింది. ఇరాన్, కెనడా, హాంకాంగ్ లో సీజీ పనులు జరుగుతున్నాయని యూనిట్ వర్గాల నుంచి తెలిసిందే. మూడు లోకేషన్లలో ఒకే కంపెనీకి ఈ బాధ్యతలు అప్పగించారట. ఒకో చోట ఏక కాలంలో ఒకేసారి సీజీ వీలుపడని నేపథ్యంలో వర్క్ ని ఇలా స్ప్లిట్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే కొంత వర్క్ హైదరాబాద్ , చెన్నై స్టూడియోల్లో కూడా చేస్తున్నారుట. పవన్ కళ్యాణ్ సినిమాకి సంబంధించి ఇంతవరకూ ఏ సినిమాకు ఇన్ని దేశాల్లో సీజీ జరగలేదు. ఇప్పటి వరకూ ఆయన చేసిన చిత్రాలన్నీ రొటీన్ కమర్షియల్ చిత్రాలు కావడంతో ఆ ఛాన్స్ రాలేదు. వీరమల్లు పూర్తిగా పీరియాడిక్ స్టోరీ కావడంతో సీజీ కి ప్రాధాన్యత ఏర్పడింది. విజువల్ ఎఫెక్ట్స్ ఏ సినిమాకైనా కీలకం. యాక్షన్ సన్నివేశాల్లో సహజత్వాన్ని హైలైట్ చేసేది అదే. మరి వీరమల్లు లో యాక్షన్ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచుతాయో చూడాలి. ఈ సినిమాకి ఇంకా పవన్ కళ్యాణ్ కొన్ని రోజులు డేట్లు ఇవ్వాల్సి ఉంది. ఆ పార్ట్ కి సంబంధించి షూటింగ్ పూర్తి చేయాలి. అవసరం మేర అక్కడా సీజీ వర్క్ ఉంటుంది. మరి పవన్ హెక్టిక్ షెడ్యూల్ నడుమ డేట్లు ఎప్పుడు కేటాయిస్తారో చూడాలి.

# 'ఎల్లమ్మ' కోసం వేణు బలగం ఫార్ములా



కమెడియన్‌గా మంచి పేరు తెచ్చుకున్నా ఆశించిన స్థాయిలో కమెడియన్‌గా గుర్తింపుని, సరైన అవకాశాల్ని వేణు దక్కించుకోలేకపోయాడు. అయితే నటుడిగా కన్నా %-%బలగం%-% సినిమాతో దర్శకుడిగా విశేషమైన గుర్తింపుతో పాటు ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసల్ని సొంతం చేసుకుని ప్రత్యేకతను చాటుకున్నాడు. ప్రియదర్శి, కావ్య కల్యాణ్‌రామ్, మురళీధర్‌గౌడ్ మినహా అంతా కొత్త వాళ్లతో వేణు తెరకెక్కించిన ఈ సినిమా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.%వందకు పైగా ఇంటర్నేషనల్ అవార్డుల్ని దక్కించుకున్న ఈ సినిమాతో దర్శకుడిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన %-%బలగం%-% వేణు ఈ మూవీ తరువాత మళ్లీ ఎలాంటి కథతో వస్తాడా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ వేణు అందరిని సర్‌ప్రైజ్ చేస్తూ మరోసారి మట్టికథతో ఎల్లమ్మ%-% సినిమాని ప్రకటించడం తెలిసిందే. ముందు ఈ ప్రాజెక్ట్‌ని నేచురల్ స్టార్ నానితో చేయాలని ప్లాన్ చేశాడు. చర్చలు కూడా జరిగాయి. కానీ ఫైనల్‌గా ఈ ప్రాజెక్ట్ నుంచి నాని తప్పుకోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేశారు.దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మించడానికి రెడీ అవుతున్న ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు వేణు మళ్లీ %-%బలగం%-% ఫార్ములానే ఫాలోఅవుతున్నట్టుగా తెలుస్తోంది. %-%బలగం%-% సినిమా కోసం రంగస్థల కళాకారుల్ని తెరపైకి తీసుకొచ్చి శభాష్ అనిపించుకున్న వేణు %-%ఎల్లమ్మ%-% సినిమా కోసం కూడా ఇదే పంథాని అనుసరిస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం బలగం వేణు రంగస్థల కళాకారుల కోసం వేట మొదలుపెట్టినట్టుగా తెలిసిది.ఇప్పటికే తెలంగాణలోని పల్లెల్లో, నగరాల్లో పర్యటిస్తున్న వేణు సిరిసిల్ల, నిజామాబాద్‌లలోనూ పర్యటించాడట. ఇప్పటికే పలువురు రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసినట్టుగా తెలిసింది. వీరిని ప్రత్యేకంగా స్టేజ్ డ్రామాలు, వారి నటనను పరిశీలించాకే వేణు ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. రంగస్థల కళాకారులని తీసుకుని %-%బలగం%-%తో మ్యాజిక్ చేసిన వేణు మళ్లీ అదే ఫార్ములాతో %-%ఎల్లమ్మ%-%తోనూ అదే మ్యాజిక్‌ని రిపీట్ చేస్తాడా? అన్నది వేచి చూడాల్సిందే.